SAI SILKS (KALAMANDIR) LIMITED
CIN: L52190TG2008PLC059968
Registered Office: # 6-3-790/8, Flat No.1, Bathina Apartments, Ameerpet, Hyderabad - 500016
Telangana, India, 040-66566555, Email: secretarial@sskl.co.in
www.sskl.co.in

Date: 04.11.2026

To Corporate Relations Department BSE Limited Phiroze Jeejeebhoy Towers Dalal Street, Mumbai – 400 001, India Scrip Code: **543989**	To Listing Manager, National Stock Exchange of India Limited Exchange Plaza, C-1 Block G Bandra Kurla Complex, Bandra (E) Mumbai – 400 051, India Symbol: **KALAMANDIR**

Dear Sir / Madam

Sub: Newspaper advertisement pertaining to Un-Audited financial results for the Quarter and Half ended September 30, 2026

Pursuant to Regulation 47 of SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015, as amended, please find enclosed copies of the newspapers advertisement pertaining to Un-Audited financial results of the company for the Quarter and Half year ended September 30, 2026.

The advertisements were published in all editions of Business Standard (English) and Hyderabad edition of Nava Telangana today.

This is for your information and records.

For Sai Silks (Kalamandir) Limited

Shilpa Kotagiri

Digitally signed by Shilpa Kotagiri
DN: c=IN, o=Personal, postalCode=500082, l=Hyderabad, st=Telangana, street=63901 And 900/10 Flat No: A3B Somajiguda, Erramanzil, Nampally Telangana India 500082, title=4194, 2.5.4.20=fcfef7067c5ae4567e7233c83367421 8f5271a5baff91d747f8b25a7011 4dd95f4e, serialNumber=c5ff01efb8857971f4386c000b 4fdd6f2479dd2fd86b41a74ba58a7517549dc , email=shilpakotagiri@gmail.com, cn=Shilpa Kotagiri
Date: 2026.11.04 16:02:27 +05'30'

Shilpa Kotagiri

Company Secretary & Compliance Officer

M. No. A23208

DHOOT TRANSMISSION LIMITED

DHOOT TRANSMISSION
Harnessing Safety, Electrifying The Future

(Formerly known as Dhoot Transmission Private Limited)
CIN: L31300PN1998PLC131629
Registered Office: Gut No 312, Nanekarwadi, Chakan, Tq. Khed, Dist. Pune, Pune - 410 501, Maharashtra, India,
Corporate Office: Gut No. 102, Farola III, Paithan Road, Chh. Sambhajinagar (erstwhile Aurangabad) - 431 105, Maharashtra, India
Website: www.dhoottransmission.com; **E-mail:** cs@dhoottransmission.com; **Tel:** +91-24 3166 2600

STATEMENT OF UNAUDITED (STANDALONE AND CONSOLIDATED) FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

The Board of Directors of Dhoot Transmission Limited ('the Company') at its meeting held on November 3, 2026, approved the Unaudited (Standalone and Consolidated) Financial Results of the Company for the quarter and half year ended September 30, 2026. ("Financial Results").

The Financial Results along with the Limited Review Report is available on the website of Stock Exchanges at www.nseindia.com and www.bseindia.com and on the Company's website at https://www.dhoottransmission.com/investor-relations/corporate-announcements-and-other-documents and can be accessed by scanning the QR Code.

For and on Behalf of the Board of Directors
Dhoot Transmission Limited
Sd/-
Amey Jogas
Company Secretary and Compliance Officer
Membership No: A39922

Date: November 3, 2026
Place: Mumbai

Note: The above information is in accordance with Regulation 33 read with Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

Adfactors 501/26

PRASOL CHEMICALS LIMITED

CIN: L99999MH1992PLC065026
Regd. Office: Prasol House, Plot No A - 17/2/3, T.T. C, Industrial Area, Khairne M.I.D.C., Navi Mumbai, Thane, Maharashtra - 400710, India
Website: www.prasolchem.com | **Email:** investorservices@prasolchem.com | **Telephone:** +91 (22) 6195 2500

STATEMENT OF UNAUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

The Board of Directors of Parsol Chemicals Limited ('the Company') at its meeting held on November 2, 2026, approved the Unaudited Standalone Financial Results of the Company for the quarter and half year ended September 30, 2026 ("Financial Results"). The Financial Results along with Statement of Assets and Liabilities, Statement of cash flows and the Limited Review Report is available on the website of Stock Exchanges at www.nseindia.com and www.bseindia.com and can be accessed on the Company's website at https://www.prasolchem.com/wpcontent/uploads/2026/11/BM_Outcome_02.11.2026.pdf and can also be accessed by scanning the QR Code.

For Prasol Chemicals Limited
Sd/-
Nishith R. Shah
Chairman and Whole time Director
DIN: 00381267

Place: Navi Mumbai
Date: November 02,2026

Note: *The above information is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulation, 2015.*

SAI SILKS (KALAMANDIR) LIMITED

SSKL
SAI SILKS (KALAMANDIR) LIMITED

CIN: L52190TG2008PLC059968
Regd. Office: 6-3-790/8, Flat No:1, Bathina Apartments, Ameerpet, Hyderabad, Telangana-500016.

Extract of Un-Audited Financial Results for the Quarter and Half year ended 30th September, 2026

(Rs. In Cr)

Particulars	Quarter ended			Half Year		Year ended
	30.09.2026 Un-Audited	30.06.2026 Un-Audited	30.09.2025 Un-Audited	30.09.2026 Un-Audited	30.09.2025 Un-Audited	31.03.2026 Audited
Total income from operations (net)	434.05	375.08	444.33	809.13	823.35	1,653.67
Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	41.45	34.41	54.41	75.86	94.65	189.55
Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	41.45	34.41	54.41	75.86	94.65	189.55
Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	31.08	25.64	40.08	56.73	70.14	140.92
Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	31.04	24.20	40.15	55.24	70.53	143.44
Equity Share Capital	29.47	29.47	29.47	29.47	29.47	29.47
Reserves (Excluding Revaluation Reserves)	-	-	-	-	-	1,231.00
Earnings Per Share (of Rs. 2/- each) for continuing and discontinued operations	-	-	-			-
Basic:	2.11	1.74	2.72	3.85	4.76	9.56
Diluted:	2.11	1.74	2.72	3.85	4.76	9.56

Notes:
1. The financial results have been reviewed by the audit committee of the board and approved by the board of directors at their meeting held on 3rd November, 2026.
2. The above is an extract of the detailed format of Quarterly and Nine Months ended Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on company's website at www.sskl.co.in and the stock exchanges website www.bseindia.com and www.nseindia.com and www.sskl.co.in.

For **Sai Silks (Kalamandir) Limited**
sd/-
Nagakanaka Durga Prasad Chalavadi
Managing Director
DIN: 01929166

Place: Hyderabad
Date: 03.11.2026

Look beyond the market noise

Track companies, market movements, and market signals capturing investor attention daily with Stocks in the News in Business Standard.

Business Standard
Insight Out



Extract of unaudited financial results for the second quarter and half year ended September 30, 2026

₹in lakhs (except per share data)

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		30.09.2026 (Unaudited)	30.06.2026 (Unaudited)	30.09.2025 (Unaudited)	30.09.2026 (Unaudited)	30.09.2025 (Unaudited)	31.03.2026 (Audited)
1	Total Income	95,567	1,09,146	81,030	2,04,713	1,69,845	3,80,440
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(2070)	5,952	(1,361)	3,882	2,933	15,597
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(2070)	5,952	(1,361)	3,882	2,933	15,478
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(1,634)	4,721	(887)	3,087	2,473	12,400
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(1648)	4,712	(913)	3,064	2,419	12,381
6	Paid up equity share capital (face value of ₹10 per share each)	7,958	7,955	7,939	7,958	7,939	7,946
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year						87,164
8	Earnings Per Share (of ₹10/- each) (not annualized)						
	(a) Basic (₹)	(2.06)	5.94	(1.12)	3.88	3.11	15.62
	(b) Diluted (₹)	(2.06)	5.91	(1.12)	3.87	3.10	15.54

Note:

The above is an extract of the detailed format of quarterly financial results filed with Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of quarterly financial results is available on the Stock Exchanges websites - www.nseindia.com/www.bseindia.com and on the Company's Website - www.vmart.co.in.

The financial results have been prepared in accordance with the Indian Accounting Standards ('Ind -AS') as notified under the Companies (Indian Accounting Standards) Rules, 2015 as specified in section 133 of the Companies Act, 2013.

The said financial results were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company in its meeting held on November 3, 2026.

For and on behalf of the Board of Directors of V-Mart Retail Ltd.
Sd/-
Lalit Agarwal
Managing Director
DIN: 00900900

Place: Gurugram
Date: 3 November, 2026

V-MART RETAIL LIMITED
Regd. Off.- 610-611, Guru Ram Das Nagar, Main Market, Opp. SBI Bank, Laxmi Nagar, New Delhi - 110092
Corporate Off. - Plot No. 90-D, Sector 18, Udyog Vihar, Gurugram - 122015 (Haryana)
Tel.: 0124-4640030; **Email:** cs@vmart.co.in; **Website:** www.vmart.co.in; **CIN-** L51909DL2002PLC163727

GINNI FILAMENTS LIMITED

CIN : L71200UP1982PLC012550
Regd. Office : D-196, Sector-63, Noida, Gautam Buddha Nagar, Uttar Pradesh- 201307
EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

(₹ in Lacs, except per share data)

Sl. No.	Particulars	Quarter ended 30.09.2026	Quarter ended 30.06.2026	Quarter ended 30.09.2025	Half Year ended 30.09.2026	Half Year ended 30.09.2025	Year ended 31.03.2026
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total Income from continuing operations (net)	10,194.40	10,351.85	9,545.55	20,546.25	19,742.21	38,026.95
2	Net Profit / (loss) for the period from continuing operations (before Tax, Exceptional and/or Extraordinary items)	1,249.26	1,230.26	1,332.13	2,479.52	3,269.25	5,478.57
3	Net Profit / (loss) for the period before tax from continuing operations (after Exceptional and/or Extraordinary items)	1,249.26	1,230.26	1,332.13	2,479.52	2,723.46	4,932.78
4	Net Profit / (loss) for the period after tax from continuing operations (after Exceptional and/or Extraordinary items)	933.35	905.30	1,002.86	1,838.65	2,477.98	4,096.58
5	Net Profit / (loss) before tax for the period from discontinued operations	-	-	45.30	-	(328.59)	(327.79)
6	Net Profit / (loss) after tax for the period from discontinued operations	-	-	22.73	-	(391.37)	(392.81)
7	Total Profit / (loss) for the period from continuing and discontinued operations	933.35	905.30	1,025.59	1,838.65	2,086.61	3,703.77
8	Other Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period and Other Comprehensive Income]	11.89	(30.19)	0.22	(18.30)	4.58	(83.96)
9	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	945.24	875.11	1,025.81	1,820.35	2,091.19	3,619.81
10	Paid up Equity Share Capital (Face Value of ₹10/- each)	8,565.01	8,565.01	8,565.01	8,565.01	8,565.01	8,565.01
11	Reserves(excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year.	-	-	-	-	-	14,991.39
12	Earnings Per Share (of ₹10/- each) (not annualised)						
	a) Basic: continuing operations	1.09	1.06	1.17	2.15	2.89	4.78
	b) Diluted: continuing operations	1.09	1.06	1.17	2.15	2.89	4.78
	a) Basic: discontinued operations	-	-	0.03	-	(0.46)	(0.46)
	b) Diluted: discontinued operations	-	-	0.03	-	(0.46)	(0.46)
	a) Basic: continuing & discontinued operations	1.09	1.06	1.20	2.15	2.44	4.32
	b) Diluted: continuing & discontinued operations	1.09	1.06	1.20	2.15	2.44	4.32

Notes :
1 The above financial results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on November 2, 2026 and have been reviewed by the Statutory Auditors.
2 The above is an extract of the detailed format of the financial results for the quarter and half year ended September 30, 2026 filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the Company's website (www.ginnifilaments.com) and Stock Exchange website (www.nseindia.com).
3 The above results are in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 as amended from time to time and prescribed under Section 133 of the Companies Act, 2013, read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India.
4 The Board of Directors, at its meeting held on May 7, 2025, had approved the closure of the Garment Division ("the Undertaking") and the disposal of its related assets and liabilities. Upon closure, the assets were disposed of during the previous year ended March 31, 2026. Accordingly, the results of the Undertaking had been presented separately as discontinued operations in accordance with Ind AS 105 and Schedule III to the Companies Act, 2013 for the year ended March 31, 2026.
5 A exceptional loss of ₹ 545.79 lakhs has been recognised on the remeasurement of assets classified as held for sale, determined at the lower of their carrying amount and fair value less cost to sell due to closure of Garments Undertaking during the quarter ended June 30, 2025.
6 Financial Results can be accessed by scanning Quick Response Code

For and on behalf of the Board of Directors
GINNI FILAMENTS LIMITED
Sd/-
SHISHIR JAIPURIA
CHAIRMAN & MANAGING DIRECTOR
DIN: 00274959

Place : Noida
Date : November 4, 2026

NSE
Nifty50

NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED
CIN : L67120MH1992PLC069769
Regd.Off.: "EXCHANGE PLAZA", Plot No. C/1, G-Block, Bandra Kurla Complex, Bandra (E) Mumbai 400051, India

Extract of Audited Standalone and Consolidated Financial Results for the Quarter and Half Year ended September 30, 2026

(₹ in Crore)

Sr. No.	Particulars	Standalone			Consolidated		
		Quarter ended 30.09.2026	Half year ended 30.09.2026	Quarter ended 30.09.2025	Quarter ended 30.09.2026	Half year ended 30.09.2026	Quarter ended 30.09.2025
1	Total income from operations	3,567.04	7,633.51	3,266.06	4,066.80	8,627.21	3,676.80
2	Net Profit for the period (before Tax, Exceptional and/or Extraordinary items, including discontinued operations)	2,873.48	6,366.78	1,366.68	3,424.93	7,524.77	1,840.73
3	Net Profit for the period before tax (after Exceptional and/or Extraordinary items, including discontinued operations)	2,873.48	6,397.68	2,729.25	3,424.93	7,593.36	3,041.67
4	Net Profit for the period after tax (after Exceptional and/or Extraordinary items, including discontinued operations)	2,163.58	4,798.37	1,857.88	2,577.62	5,697.70	2,098.47
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive Income (after tax)]	2,163.57	4,793.39	1,848.37	2,585.06	5,696.83	2,105.77
6	Equity Share Capital	247.50	247.50	247.50	247.50	247.50	247.50
7	Reserves (excluding Revaluation Reserve) as shown in Audited Balance Sheet of the previous year	-	26,674.88	-	-	31,866.04	-
8	Earnings per equity share for profit from continuing and discontinued operations (FV ₹ 1/- each) - Basic and Diluted (₹)	8.74*	19.39*	7.51*	10.41*	23.02*	8.48*
	* Not annualised						

Note :
1. The Audited Statement of Standalone and Consolidated Financial Results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors in their meeting held on November 03, 2026.
2. The above is an extract of the detailed format of Audited Standalone and Consolidated Financial Results pursuant to Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirement) Regulations, 2015. The full formats of the Audited Standalone and Consolidated Financial Results are available on the website of BSE Limited, www.bseindia.com, and on our Company's website, www.nseindia.com.

Place : Mumbai
Date: November 03, 2026

For and on behalf of the Board of Directors of National Stock Exchange of India Limited
Ashishkumar Chauhan
Managing Director & CEO
[DIN: 00898469]



'కుతకుతమనే మా రక్తం' పాటతో ఉత్తేజం

సుద్దాల అశోక్‌తేజ్ రచించిన రైతు యుద్ధగీతం పాట ఆవిష్కరణలో జూలకంటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని 'కుతకుతమనే మా రక్తం సప్పుడు వినబడతలేదా...' అంటూ సుద్దాల అశోక్ తేజ్ రచించిన పాట రైతులను చైతన్యపరిచేలా, ఉత్తేజపరిచేలా ఉందని మాజీ ఎమ్మెల్యే, ఏఐకేఎస్ జాతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మెన్ జూలకంటి రంగారెడ్డి అన్నారు. సుద్దాల అశోక్‌తేజ తెలుగు, హిందీ భాషల్లో రాసిన రైతు యుద్ధగీతం పాటల సీడీని మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జూలకంటి ఆవిష్కరించారు. భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాట రచయిత సుద్దాల అశోక్‌తేజ, ఆహ్వాన సంఘం నాయకులు ఎమ్‌డీ అబ్బాస్, టి.వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శ్రీరాంనాయక్, స్కైలాబ్‌బాబు, నారి అయిలయ్య, అరిబండి ప్రసాదరావు, ఉడత రవీందర్, లెల్లెల బాలకృష్ణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన గడ్డమీద, నల్లగొండలో ఉత్సాహపూరిత వాతావరణంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలను నిర్వహించబోతున్నామని తెలిపారు. మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు సుద్దాల హన్మంతు కుమారుడు అశోక్‌తేజ రచించిన పాటలో ఒక్కో పదం రోమాలు నిక్కపొడిచేలా, పాలకులను సూటిగా ప్రశ్నించేలా, అన్నదాతల్లో పోరాట చైతన్యం నింపేలా ఉందని కొనియాడారు. ఏఐకేఎస్ మహాసభలకు ఇంత మంచి పాటను తెలుగు, హిందీ భాషల్లో అందించిన అశోక్‌తేజను అభినందించారు. వ్యవసాయ పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని రూపొందించడంలోనూ, ఢిల్లీ రైతాంగ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ మోడీ సర్కారు విఫలమైందని విమర్శించారు. రైతాంగ హక్కుల కోసం పోరాటాలను తీవ్రతరం చేయబోతున్నామనీ, ఏఐకేఎస్ జాతీయ మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పెండింగ్ సమస్యల పరిష్కారం.. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ

తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తి

నేడు రంగారెడ్డి జిల్లా సమీక్ష : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతోపాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ, హౌసింగ్, భూ సర్వే శాఖలకు సంబంధించిన అంశాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునేందుకు సమీక్షాసమావేశాలు ఉపయోగపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాల అమలు, భూ సర్వే పురోగతితోపాటు ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తి చేసినట్టు వివరించారు. ఇందులో భాగంగా బుధవారం మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా పరిధిలోని షామీర్‌పేటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జి మంత్రులు కూడా సమీక్షలు హాజరు కావడంతో వెంటనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఏప్రిల్, మే నెలల్లో రాజధాని వేదికగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో ఉమ్మడి జిల్లాల వారీగా శాఖల పనితీరు, సమస్యల పరిష్కారంపై చర్చించినట్టు తెలిపారు. ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు, క్షేత్రస్థాయిలో సాధించిన పురోగతి, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై ప్రస్తుత సమీక్షల్లో ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సమస్యలను గుర్తించడమే కాదు... వాటికి పరిష్కారం చూపడం. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా, శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతమయ్యేలా సమావేశాలు దోహదపడతాయని వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

ఓటర్ల తొలగింపు ప్రక్రియ లోపభూయిష్టం

కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలు వాస్తవాలకు దూరం

సర్‌ను వెంటనే రద్దు చేయాలి : ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఓటర్స్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ముషీరాబాద్, తిరుమలగిరిలో నిర్వహించిన ప్రజా విచారణల నివేదికల ఆధారంగా మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సర్వే అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పగటిపూట ఇండ్లలో లేని వారిని, పనులకు లేదా కార్యాలయాలకు వెళ్లిన వారిని సాయంత్రం తిరిగి సంప్రదించకుండానే 'ఆచూకీ లేనివారు'గా నమోదు చేసి ఓట్లు తొలగిస్తున్నారని తెలిపారు. ప్రజా విచారణకు హాజరైన ఓ వ్యక్తి జీవించి ఉన్నప్పటికీ రికార్డుల్లో మరణించినట్టు నమోదు చేశారని, ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఎలాంటి ఆధారాలూ లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సర్వే విశ్వసనీయతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దేశంలో 13 కోట్ల ఓటర్ల సవరణలో మూడు కోట్ల మంది విదేశీయులని, పది కోట్ల మంది మరణించారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. మరణించిన వారి సంఖ్య అంతగా ఉంటే 15 ఏండ్లలో దేశ జనాభా ఎలా పెరిగిందని ప్రశ్నించారు. కొత్తగా 18 ఏండ్లు నిండిన యువ ఓటర్ల నమోదు కంటే పేర్ల తొలగింపునకే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చడంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై ప్రజల్లో విశ్వాసం తగ్గేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడినా, నియమావళిని ఉల్లంఘించినా ఎన్నికల కమిషన్ ఎటువంటి చర్యలూ తీసుకోకుండా నిస్సహాయ స్థితికి చేరుకుందన్నారు. ప్రజా విచారణలో వెల్లడైన ఘోరమైన లోపాల దృష్ట్యా, ఈ లోపభూయిష్టమైన ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని పబ్లిక్ హియరింగ్‌లో జ్యూరీ ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చిందని, ఇదే డిమాండ్‌ను మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ.. సర్‌పై కేంద్ర హోంమంత్రి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అక్రమ వలసదారులపై ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. అర్హులైన పౌరుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడాన్ని ఖండించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు. ఫోరం ప్రతినిధి డాక్టర్ ఎ. సునీత మాట్లాడుతూ.. కంటోన్మెంట్ పరిధిలోని 150, 151 పోలింగ్ బూత్‌లలో పరిశీలన సందర్భంగా పలువురిని ఏఎస్‌డీడీ (గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్) జాబితాలో చేర్చి ఓట్లు తొలగించినట్టు గుర్తించామని తెలిపారు. దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారిని సైతం 'ఆచూకీ లేనివారు'గా నమోదు చేశారని చెప్పారు. ప్రొఫెసర్ పద్మజ షా, మరియా తబస్సుమ్, సిస్టర్ మంజుల, అడ్వకేట్ మసూద్, కిరణ్ విస్సా తదితరులు మాట్లాడుతూ.. సర్ ప్రక్రియతోపాటు 2025 మార్గదర్శకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని, రాబోయే జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ఆడిట్ ద్వారా సవరించిన 2025 ఓటర్ల జాబితాలనే వినియోగించాలని డిమాండ్ చేశారు.

సమగ్ర సేద్యంతో రైతులకు నిత్యాదాయం సాధ్యమే

రైతు నవీన్‌కుమార్ విజయగాథ స్ఫూర్తిదాయకం

తుపాన్ నేపథ్యంలో పంట కోతలను వాయిదా వేసుకోవాలి

ఎల్‌నినో నేపథ్యంలో చిరుధాన్య, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యత ఇవ్వండి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యంతో పాటు పాడి పరిశ్రమ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాలను సమీకృతం చేసుకొని సాగు చేపట్టాలనీ, తద్వారా ప్రతిరోజూ ఆదాయం పొందేలా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టడం ద్వారా రైతులు నష్టాలను అధిగమించవచ్చని అన్నారు. మురసు తుపాన్ ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ, పంట కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతునేస్తం 113వ ఎపిసోడ్‌లో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన రిటైర్డ్ సైనిక మేజర్, ప్రకృతి వ్యవసాయ రైతు సీహెచ్. నవీన్ కుమార్ తన సమీకృత వ్యవసాయ విజయగాథను రైతులతో పంచుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి 15 ఎకరాల్లో సేంద్రియ పద్ధతుల్లో వరి, కూరగాయలు, మునగ, నేపియర్‌గడ్డి, బంతిపూల సాగుతో పాటు పాడి పశువులు, నాటు కోళ్లు, చేపల పెంపకం చేస్తున్న తీరును వివరించారు. తన వ్యవసాయ క్షేత్రంలో బయో రిసోర్స్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసి ఇతర రైతులకు సేంద్రియ ఎరువులు, జీవ ఉత్పత్తుల తయారీకి అవసరమైన సామగ్రిని అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్‌ను మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు. సైన్యంలో దేశానికి సేవలందించిన అనంతరం వ్యవసాయ రంగంలోనూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయన ప్రయాణం అభినందనీయమని కొనియాడారు. సమీకృత వ్యవసాయ విధానాలను ఇతర రైతులు కూడా అనుసరించాలనీ, తమ భూమి, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ల వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకొని ప్రతి నీటి బొట్టును సమర్థంగా ఉపయోగించుకోవాలని అన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతులకు ముందస్తు అవగాహన కల్పించడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన సలహాలు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులతో మంత్రి తుమ్మల ముఖాముఖి నిర్వహించారు. రైతునేస్తం కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఆర్టీసీ ఎమ్‌డీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి | సీఎం రేవంత్ రెడ్డికి టీజేఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలనీ, విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలని టీజేఎస్ కోరింది. ఈ మేరకు మంగళవారం టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ నినో నేపథ్యంలో కౌలు రైతులను గుర్తించి వారికి ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చి కౌలు రైతులను, రైతులందరినీ ఆదుకోవాలని కోరారు. ఆంధ్రలో కలిపిన భద్రాచలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.శంషాబాద్ నుంచి చెన్నయ్ ప్రతిపాదిత బుల్లెట్ రైలు జాతీయ రహదారి 65కి సమాంతరంగా సూర్యాపేట మీదుగా రైల్వే కారీడార్ ఏర్పాటుచేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎల్. విశ్వేశ్వరరావు, ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, ముక్కెర రాజు, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకర్ రావు, బైరి రమేష్, నిజ్జన రమేష్ ముదిరాజ్, ఆశప్ప, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, టీజేఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.నర్సయ్యలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

కాంగ్రెస్ ఎంపీ చామల, ఎమ్మెల్సీ బల్మూరి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనలపై మంగళవారం హైదరాబాద్‌లో విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో వారు కాంగ్రెస్ తరపున వాదనలు వినిపించారురాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరిశ్రమల ఉత్పత్తులు పెరిగాయనీ, దాంతో విద్యుత్ వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేయాలని భావిస్తోందని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ప్రతిపక్షాలు మంచి సలహాలు, సూచనలు ఇవ్వాల న్నారు. గత ప్రభుత్వం విద్యుత్ విషయంలో వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేయ లేదని మండిపడ్డారు. బొగ్గు లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండానే బీఆర్ఎస్ సర్కార్ కట్టిన యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రానికి భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీళ్ళు, విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యుత్ ఉంటేనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఈ ప్రతిపా దనలను ఆమోదించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు.

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం

జీవో 14ను సవరించాలి : మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదని మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ పెత్తనం ఉండకూడదనే కుల సంఘాల ట్రస్ట్ లు ఏర్పాటు చేసి వాళ్లకు అప్పగించినట్టు గుర్తు చేశారు. కుల సంఘాల సమావేశాలు.. విద్య కార్యక్రమాలు.. శుభకార్యాలు చేసేందుకు నాటి ప్రభుత్వం కోట్ల విలువ చేసే భూములు ఇచ్చి వాటిలో ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. అలాంటి వాటిపై ప్రభుత్వ పెత్తనం సరికాదని సూచించారు. తాజాగా విడుదల చేసిన జీవో నంబర్ 14లోని మార్గదర్శకాలు బీసీ కుల సంఘాల స్వయంప్రతిపత్తిని హరించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల సంఘాలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి, తమ పిల్లల విద్యాభివృద్ధికి, సామాజిక సమావేశాలకు నిర్మించుకున్న భవనాల నిర్వహణలో ప్రభుత్వ అధికారుల జోక్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రతి కార్యక్రమానికి అధికారుల అనుమతులు, కమిటీల ఏర్పాటులో ప్రభుత్వ నామినేషన్లు, నెలవారీ నివేదికల వంటి నిబంధనలు విధించడం బీసీ సంఘాల స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ఆత్మగౌరవ భవనాలు కేవలం ప్రభుత్వ నియంత్రణలో ఉండే నిర్మాణాలుగా కాకుండా, ఆయా కుల సంఘాల సామాజిక, సాంస్కృతిక, విద్యా అభివృద్ధికి కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తక్షణమే జీవో నంబర్ 14ను పునఃసమీక్షించి, బీసీ కుల సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మగౌరవ భవనాల నిర్వ హణ బాధ్యతలను పూర్తిగా ఆయా కుల సంఘాలకే అప్పగించి, అనవసరమైన అధికారుల జోక్యాన్ని తొలగించాలని కోరారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే వారి స్వయంప్రతిపత్తికి అడ్డంకిగా మారకూడదని, బీసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం తమ పోరాటం కొనసాగుతుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.


సైబర్ నేర ముఠాలను ఛేదించేందుకు కృషి

జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశంలో పోలీసు అధికారులు

నవతెలంగాణ -ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4సీ) సమన్వయంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) మంగళవారం హైదరాబాద్‌లోని టీజీఐసీసీసీలో జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ (జేసీసీటీ-4), హైదరాబాద్ రీజియన్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో తెలంగాణతో పాటు 13 రాష్ట్రాల న్యాయ అమలు సంస్థల నుంచి 45 మంది అధికారులు, I4సీ, సీఈఆర్‌టీ-ఇన్, ఎన్‌సీఆర్‌బీ, బీపీఆర్ అండ్‌డీ, ఆర్‌బీఐ, ఈడీ, డీఓటీ, సీబీఐ,ఐబీ, ఎన్ఎఫ్ఎస్‌యూ, తెలంగాణ ప్రభుత్వ ఐటీఈ అండ్‌సీ శాఖ - 11 భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన దాదాపు 30 మంది పోలీసు అధికారులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) ప్రొఫెసర్ ఒకరు, క్వాడ్ కమిషనరేట్లు సహా తెలంగాణలోని ఇతర విభాగాలకు చెందిన సుమారు 50 మంది పోలీసు అధికారులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. రాష్ట్రాల మధ్య సమాచార మార్పిడి, దర్యాప్తుల్లో పరస్పర సహకారం, హాట్‌స్పాట్‌ల గుర్తింపు, నేర ముఠాలపై సంయుక్త చర్యల కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జేసీసీటీలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా మేవాత్, జామ్‌తారా, అహ్మదాబాద్, హైదరాబాద్, చండీగఢ్, విశాఖపట్నం, గువాహటిలలో ఏడు జేసీసీటీలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, జేసీసీటీ-4ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్, అంతర్-సంస్థాగత సైబర్ సమన్వయంపై ఆ రోజు ఎజెండాను నిర్దేశించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ I4సీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) రాజేష్ కుమార్, దేశంలో సైబర్ నేరాల స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి కార్యాలయం నిర్వహించిన గత రెండు సమీక్షల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. 2024-25లో దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24శాతం పెరగగా, రాష్ట్రంలో 3శాతం తగ్గాయి. దేశవ్యాప్తంగా నష్టాలు 4శాతం మాత్రమే తగ్గితే, రాష్ట్రంలో 20శాతం తగ్గాయి. సైబర్ నేరం ఇప్పుడు ఒక వ్యవస్థీకృత పరిశ్రమగా మారింది. నేరం జరిగాక గొలుసు చివర డబ్బును రికవరీ చేయడం నుంచి, నేరాన్నే నిరోధించే దిశగా మనం మారాలి - నేరగాళ్లకు లక్ష్యం, బాధితుడిని చేరే మార్గం, ఫోన్ నంబర్, ఉపయోగించుకునే ఖాతా అందకుండా చేయాలి. ఈరోజు సిఫార్సులను ఢిల్లీకి తీసుకెళ్లి, దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు చేపడతారని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఆ రోజు ఎజెండాను నిర్దేశిస్తూ శిఖా గోయల్ మాట్లాడుతూ, "సైబర్ నేరాలు అత్యంత వ్యవస్థీకృతమైన, దేశాంతర వ్యవస్థగా మారాయి. మనం ఖాతాలను బ్లాక్ చేస్తూ, స్కామ్ కేంద్రాలను ధ్వంసం చేస్తున్నప్పటికీ, సూత్రధారులు, ఆర్థిక సహాయకులు మనకు అందకుండానే ఉన్నారు. నేరగాళ్లు ఒకే నెట్‌వర్క్‌గా పనిచేస్తుంటే, మనం అధికార పరిధుల పరిమితుల్లో ఉన్నాం. కేసుల వారీ దర్యాప్తు నుంచి, రియల్ టైమ్ సమాచార మార్పిడి, బహుళ రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్లతో కూడిన సమన్వయ, ఇంటెలిజెన్స్ ఆధారిత విధానం వైపు మారడమే ఈరోజు మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

I4సీ సీఈఓ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, స్కామ్ కాంపౌండ్‌లు ఆగ్నేయాసియా నుంచి ఆఫ్రికా, శ్రీలంక, ఇతర దేశాలకు తరలిపోతున్నాయని, ఒక్క రాష్ట్రం మినహా అన్ని రాష్ట్రాలు తమ ఎస్4సీలను నోటిఫై చేశాయని తెలిపారు. డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు విచారణ రాష్ట్రాలు తమ సమస్యలను కోర్టు ముందు ఉంచేందుకు ఒక అవకాశమని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు అధికారుల పనిని సులభతరం చేసే రెండో తరం సంస్కరణలను ఆయన వివరించారు - ఏకీకృత దర్యాప్తు వేదిక, అనుమానాస్పద లావాదేవీలను నిలిపివేసే అధికారం బ్యాంకులకు ఇచ్చే ఆర్‌బీఐ ప్రామాణిక నిర్వహణ విధానం (ఎస్ఓపీ), త్వరలో సైబర్ నేరాల మౌలిక వసతులపై దేశవ్యాప్త ప్రత్యేక ఆపరేషన్లు.ప్రతి సెషన్ తర్వాత బహిరంగ చర్చతో సాగిన అంశాల వారీ సెషన్లలో సైబర్ నేరాల నివారణ, ఛేదన; అంతర్-రాష్ట్ర సవాళ్లు, హోం మంత్రిత్వ శాఖ సమన్వయం (కర్ణాటక సైబర్ కమాండ్ డీజీపీ ప్రోనబ్ మొహంతి I4సీ డీసీపీ రష్మి శర్మ యాదవ్, నేతృత్వంలో); దర్యాప్తు సాధనాల జాతీయ వేదిక (I4సీ, ఎన్‌సీటీసీ డైరెక్టర్ పంకజ్ దేశ్‌ముఖ్‌ఐపి); మహిళలు, పిల్లలపై ఆన్‌లైన్ నేరాలు; ఏఐ - చట్టపరమైన చట్రం, జవాబుదారీతనం (సైబర్ చట్ట నిపుణులు పవన్ దుగ్గల్); తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, తెలంగాణల ఉత్తమ పద్ధతులు; ఏఐ ఆధారిత గుర్తింపు; బహిరంగ వేదిక అంశాలపై చర్చించారు.నోడల్ అధికారులు, ఎస్కలేషన్ ప్రోటోకాల్‌లు, I4సీ వేదికల వినియోగాన్ని పెంచడం, బ్యాంకులు, టెలికాం, డిజిటల్ వేదికలకు నివారణ చర్యలు, మ్యూల్ ఖాతాలు, వ్యవస్థీకృత ముఠాలపై సమన్వయ వ్యూహం, సంయుక్త అంతర్-రాష్ట్ర ఆపరేషన్లు, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికపై చర్చలు దృష్టి సారించాయి. ఈ సిఫార్సులను టీజీసీఎస్‌బీ డైరెక్టర్ క్రోడీకరించారు. తదుపరి చర్యల కోసం వీటిని పాల్గొన్న అన్ని రాష్ట్రాలు, సంస్థలకు పంపుతారు. ఆర్థిక సైబర్ మోసానికి గురైన పౌరులు వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.inలో ఫిర్యాదు చేయాలని, ఈ విషయంలో ప్రతి నిమిషం ముఖ్యమేనని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.



SSKL
SAI SILKS (KALAMANDIR) LIMITED

SAI SILKS (KALAMANDIR) LIMITED

CIN: L52190TG2008PLC059968

Regd. Office: 6-3-790/8, Flat No:1, Bathina Apartments, Ameerpet, Hyderabad, Telangana-500016.

Extract of Un-Audited Financial Results for the Quarter and Half year ended 30th September, 2026

(Rs. In Cr)

Particulars	Quarter ended			Half Year		Year ended
	30.09.2026 Un-Audited	30.06.2026 Un-Audited	30.09.2025 Un-Audited	30.09.2026 Un-Audited	30.09.2025 Un-Audited	31.03.2026 Audited
Total income from operations (net)	434.05	375.08	444.33	809.13	823.35	1,653.67
Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	41.45	34.41	54.41	75.86	94.65	189.55
Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	41.45	34.41	54.41	75.86	94.65	189.55
Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	31.08	25.64	40.08	56.73	70.14	140.92
Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	31.04	24.20	40.15	55.24	70.53	143.44
Equity Share Capital	29.47	29.47	29.47	29.47	29.47	29.47
Reserves (Excluding Revaluation Reserves)	-	-	-	-	-	1,231.00
Earnings Per Share (of Rs. 2/- each) for continuing and discontinued operations	-	-	-			-
Basic:	2.11	1.74	2.72	3.85	4.76	9.56
Diluted:	2.11	1.74	2.72	3.85	4.76	9.56

Notes:
1. The financial results have been reviewed by the audit committee of the board and approved by the board of directors at their meeting held on 3rd November, 2026.
2. The above is an extract of the detailed format of Quarterly and Nine Months ended Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on company's website at www.sskl.co.in and the stock exchanges website www.bseindia.com and www.nseindia.com and www.sskl.co.in.

For **Sai Silks (Kalamandir) Limited**
sd/-
Nagakanaka Durga Prasad Chalavadi
Managing Director
DIN: 01929166

Place: Hyderabad
Date: 03.11.2026